RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 58 పేజీలు - 08 ఆదివారం 25 జనవరి 2026

## మున్సిపల్ ఎన్నికలకు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌లు

**- మున్సిపాలిటీల వారీగా సమన్వయ కర్తల నియామకం**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** పురపాలక ఎన్నికల కోసం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితుల కు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఇన్‌ఛార్జిలు కీలక పాత్ర పోషిస్తారన్న ఆయన... స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.



## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 24:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా2లో...

## సింగరేణిపై దుష్ప్రచారం...

# కట్టుకథలు



- సింగరేణిపై దుష్ప్రచారం...కట్టుకథలు
- సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే
- ఎవరి ప్రయోజనం కోసం..ఎవరు చేస్తున్నారు
- ఒకరు కథనం..మరోకరు లేఖ...ఇంకొకరు విచారణ
- వీరికి ఉన్న సబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి
- సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం
- అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్‌ఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేదని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, మిగతా2లో...

## యధాతథంగా టీహబ్ కార్యాలయం

**ప్రభుత్వ కార్యాలయాల మార్చవద్దన్న సిఎం**

**అమెరికా నుంచి సిఎస్‌కు రేవంత్ ఆదేశాలు**


2లో

## బండి,ధర్మపురిలకు కెటిఆర్ లీగల్ నోటీసులు

**– పరువు తీసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**


2లో

## దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

- 61,000 మందికి నియామక పత్రాలు అందించిన మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 24:** దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశ వ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా మిగతా2లో...

## సింగరేణపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దరూ దోపిడీ దారులే
- "ఉమ్మడి" ఏపిని మించి సింగరేణి గనుల దోపిడీ
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని మిగతా2లో...


2లో

## టెండర్లు రద్దు చేయడమంటే.. అవినీతి జరిగినట్లే...

- అసలు విషయాలు భట్టి ఎందుకు దాస్తున్నారు
- సిఎం రేవంత్ బావమరిది విషయంలోనూ దాపరికాలు
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

**- రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు**


2లో

## సొంత చెల్లెలే ఫోన్ ట్యాప్ బారిన పడ్డారు

- కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలి
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ మహేశ్ గౌడ్




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేస్తున్న విమర్శలపై పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు గా స్పందించారు. వ్యక్తిగత హననం జరుగుతోందని కెటిఆర్ అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరిధిలోనే విచారణ సాగుతోందని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెటిఆర్ ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఇద్దరి మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. కెటిఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కుటుంబం అలీబాబా 420 దొంగల మాదిరిగా దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ తీవ్రవిమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ స్టువర్ట్ పురం దొంగల బ్యాచా మారిందన్నారు. ఆరనీకుమా ఈకార్తీకదీపం అనే ముందు, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దీపం మిగతా2లో...

# సింగరేణిపై దుష్ప్రచారం...కట్టుకథలు

(మొదటి పేజీ తరువాయి)

సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవ డానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణ కు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు.. కొన్ని లేఖలు.. కొన్ని రివ్యూ లు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగుల.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా.. కట్టుకథల విషపు రాతలు.. తొలిపలుకు రాతలు.. తప్పుడు ప్రచారం.. రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు. రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన ఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి రాతలతో తెలంగాణకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ పైన నిందలు మోపే క్రమంలో ఈ రాష్ట్రానికి సింగరేణికి నష్టం చేస్తున్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు.

# సిఎం రేవంత్‌పై కెటిఆర్ అనుచిత భాష

**మతితప్పి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత**

**మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతామన్న పొంగులేటి**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన కేటీఆర్ మాట్లాడుతున్న భాష సరిగా లేదని మతి లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి మీడియా సమావేశంలో విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు వ్యక్తిగతంగా తాను రిఫరెండంగా భావిస్తున్నానని అన్నారు. ఇప్పటికే రెండుసార్లు కేటీఆర్ రిఫరెండం అన్నారు. మళ్లీ ఇప్పుడు రిఫరెండం అంటున్నారు. ఇంతకు ముందు జరిగిందే ఈ ఎన్నికల్లో జరుగుతుంది. ఆనాడు సోయి లేకుండా ఇష్టం వచ్చినట్లు జిల్లాలను ఏర్పాటు చేసి ఇప్పుడు అగ్నిగుండం చేస్తామని మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో ప్రజామోదంతో జిల్లాలను పునర్ వ్యవస్థీకరిస్తామన్నారు. బట్టకాల్చి మీద వేయడమే ప్రతిపక్ష పార్టీ పని అన్నట్లుగా ప్రధాన ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. మా రెండేళ్ల పాలనలో ఏ తప్పు జరిగిందని మాట్లాడుతున్నారు. వారి పాలనలో అక్రమాలు జరిగినట్లుగానే ఇప్పుడు కూడా అలాగే జరుగుతున్నాయని భ్రమపడుతున్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వారి వ్యవహార శైలిఉంది. అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారు. ఒక్కో అవినీతి బయటకు వస్తోందని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా భూములు కబ్జా చేసిన వారిని, రిజిస్ట్రేషన్ చలానా సొమ్ము కాజేసిన వారిని వదిలేది లేదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు భూములు కాజేశారు. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. అనేక అవినీతి, అక్రమాలు జరిగినట్టు నివేదికలో స్పష్టమైందని మంత్రి అనినారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి 35 వేల లావాదేవీలు జరిగాయి. 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించాం. 9 జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు. ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా నిర్వహిస్తాం అని మంత్రి పొంగులేటి తెలిపారు.

# సింగరేణపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగు తోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధిం చిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్‌ను ఇన్నాళ్లు నడిపించారని ఆరోపించారు. 'రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే. మా బాగోతం మీరు బయటపెడితే.. మీ బాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. కేటీఆర్ పెద్ద నిజాయతీపరుడిలా మాట్లాడుతున్నారు. ఎన్ని కుటుంబాలను, ఎంత మంది జీవితాలను నాశనం చేశారో తెలియదా? నిజామ్ అరాచకాలను మరువలేదు.. నీ అరాచకాలను కూడా మర్చిపోలేం. కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్.. నా ఛాలెంజ్‌కు సిద్ధమా? దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే దమ్ముందా? మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతో పాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నంబర్లను చేర్చింది నిజం కాదా? ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా? ఇంకా సిగ్గులేకుండా దేశ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేశామని చెబుతారా? నేను సవాల్ విసిరితే లీగల్ నోటీసులంటూ డ్రామాలాడతా రు. పోనీ ఆ లీగల్ నోటీసులకైనా కట్టుబడి ముందుకు సాగుతారా? అంటే.. మధ్యలోనే పారిపోతారు' అని కేంద్ర మంత్రి ఎద్దేవా చేశారు. 'రోహింగ్యాలు 2014కు ముందే పాతబస్తీలోకి అక్రమంగా ప్రవేశించారు. వారికి రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. బీఆర్ఎస్ పాలనలో నాటి హోంమంత్రి.. వారికి ఇళ్లు మంజూరు చేసి మద్దతిచ్చారు. రాష్ట్ర పాలకులే ఓటు బ్యాంకు కోసం రోహింగ్యాలకు వంతపాడుతుంటే.. శాంతిభద్రతలను కాపాడేదెవరని బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.

# టెండర్లు రద్దు చేయడమంటే..అవినీతి జరిగినట్లే...

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావ డంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగిన ట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు.నైనీ వ్యవహారంలో మంత్రి భట్టి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపిం చారు. సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలే దని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు?నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్ధాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు? ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలని అన్నారు. భట్టి గారూ. మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యం తోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్ధమని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

**రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందం ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ



బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటి ంచి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బ్జడెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బ్జడెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

# దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

(మొదటి పేజీ తరువాయి)

నియమితులవు తున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.

# బండి,ధర్మపురిలకు కెటిఆర్ లీగల్ నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు బండి సంజయ్, అర్వింద్‌లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఈనెల 23న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని మండిపడ్డారు. మరోవైపు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు.

# సొంత చెల్లెలే ఫోన్ ట్యాప్ బారిన పడ్డారు

(మొదటి పేజీ తరువాయి)

ఆరిపోకుండా చూసుకోవాలని సెటైర్లువేశారు. ఫోన్ ట్యాపింగ్పై కెటిఆర్ మాట్లాడటం పూర్తిగా హాస్యాస్పదమన్నారు. తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు చాలాతీవ్రమైనదని, దీనిని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. అధికారులకు కూడా పరిమితులు ఉంటాయని అన్నారు. కాళేశ్వరం అవినీతి పై కెసిఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ను తాను నేరుగా ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అలాగే బిజెపి నేతలపై ఉన్న ఇడి కేసులు ఎందుకు పెండింగ్లో ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ కీలక ప్రశ్న లేవనెత్తారు. దేశ భద్రతకు ముప్పుగా మారే శక్తులపై మాత్రమే ఫోన్ ట్యాపింగ్ జరుగు తుందని, అలాంటప్పుడు సినిమావాళ్లఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. నక్సలైట్లతో లావాదేవీలు జరుగుతున్నాయన్న అనుమానంతో తన ఫోన్ను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. కెసిఆర్ కుటుంబంలో తగాదాలకు అసలు కారణం వాటాల పంపకంలో తేడాలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పాలనలో కేవలం మూడు నెలల్లోనే 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని తెలిపారు.

# యధాతథంగా టీహబ్ కార్యాలయం

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు.టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.

## నుమాయిష్‌కు రాకండి..: అగ్నిప్రమాదంతో సజ్జన్నార్ సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా నుమాయిష్ ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరిరజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభాగంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది.

## అభిమాన జనసంద్రం.. నెల్లికుదురులో అట్టహాసంగా ఎంపీ రవిచంద్ర బర్త్‌డే వేడుకలు

- బీసీల ఆశాజ్యోతికి మున్నూరుకాపు సంఘం ఘన నివాళి.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 24:** రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కీలక నేత వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు నెల్లికుదురు మండలంలో పండుగలా జరిగాయి. మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ఎంపీ గారిపై ప్రజలకు, సామాజిక వర్గ నేతలకు ఉన్న ప్రేమాభిమానాలకు అద్దం పట్టాయి. మండల కేంద్రం ఎంపీ రవిచంద్ర గారి ఫ్లెక్సీలు, తోరణాలతో సందడిగా మారింది.ఈ సందర్భంగా మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు సలుగు హన్మంతు మరియు ప్రధాన కార్యదర్శి పాశం రమేష్ మాట్లాడుతూ.. నిబద్ధత గల నాయకుడిగా, పేదల పక్షపాతిగా ఎంపీ రవిచంద్ర గారు జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో మరింత కీలక పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు.**తరలివచ్చిన ప్రజాప్రతినిధులు:** జిల్లా మున్నూరుకాపు సంఘం కోశాధికారి యాసం రమేష్, సర్పంచ్‌లు పులి వెంకన్న, బండి శ్రీనివాస్, యాసం సంధ్య రమేష్, రాయిలి భవాని శేఖర్ లు ఎంపీ గారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వెనుకబడిన వర్గాల గొంతుకగా రాజ్యసభలో ఆయన వినిపిస్తున్న స్వరానికి పూర్తి మద్దతు ప్రకటించారు.**పాల్గొన్న ప్రతినిధుల జాబితా:**ఈ వేడుకల్లో రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు రాయిలి ఉప్పలయ్య, వార్డ్ సభ్యులు దొడ్ల తిరుపతి, కడారి విజయలక్ష్మి, యాసం వెంకటేశ్వర్లు, బరిగాల సమ్మయ్య, దాసరి రవి పాల్గొన్నారు. అలాగే గ్రామ అధ్యక్షులు కనకం కృష్ణయ్య, చెన్నం నాగేశ్వర్ రావు, కొక్కు జాగ్జీవన్, ఆది చందు, వద్ది ముత్తయ్య, కనకం పెద్ద వీరయ్య, కనకం వీరయ్య, సలుగు వీరేష్, మద్ది కృష్ణమూర్తి, పుప్పాల ఉపేందర్, సిద్దెంకి సోమయ్య, కనకం శ్రవణ్ కుమార్ సహా పెద్ద సంఖ్యలో మున్నూరుకాపు బంధువులు, అభిమానులు పాల్గొని ఎంపీ గారికి డిజిటల్ మాధ్యమాల ద్వారా కూడా శుభాకాంక్షలు తెలిపారు.

## బెంగళూరులో శిక్షణ పూర్తి చేసుకున్న ఆదర్శ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు గుగులోత్ శేఖర్ నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు గుగులోత్ శేఖర్ రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ సౌత్ ఇండియా బెంగళూరు వారు 30 రోజుల పాటు బెంగళూరులో నిర్వహించిన, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ శిక్షణ కార్యక్రమంలో నెక్కొండ మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు జి, శేఖర్ పాల్గొనడం జరిగింది. "లాంగ్వేజ్ స్టడీస్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్, అండ్ అప్రోచ్ మెథడ్స్ ఇన్ లాంగ్వేజ్ "టీచింగ్ ప్రాక్టీస్ మరియు కంటిన్యూస్ అండ్ కంప్రహెన్సు ఎడ్యుకేషనల్ అనే అంశంపై01/ 08/ 2025 నుండి తేదీ 38/08/ 2025 వరకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకొని "ఏ" గ్రేట్ సర్టిఫికెట్ పొందిన సందర్భంగా నెక్కొండ ఆదర్శ పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం, ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులలో బోధన నైపుణ్యాలను, మెరుగుపరచడమే కాకుండా విద్యార్థుల లో సర్వతో ముఖా అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయుడు జి, శేఖర్ కు పాఠశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

- సాయి రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ బండారుపల్లి వినయ్ కుమారి.శ్రీనివాసరావు
- వైద్యాధికారి డాక్టర్ మమత

**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని సాయిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంనకు గ్రామ సర్పంచ్ బండారిపెళ్ళి వినియకుమారి-శ్రీనివాస్ రావు, పశువైద్యాధికారి డాక్టర్ మమత ముఖ్య అతిధిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కవ్వమాడిన ఇంట్లో కరువుండదని ప్రతీ ఇంట్లో పాడి పశువులు ఉండాలని ,కేవలం ఆడ దూడలు పుట్టే విధంగా సెమెన్ అందుబాటులో ఉంది రైతులు సద్వినియోగించుకోగలరని దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు, ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది. మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది. కావున రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆవులు గేదెలను పరీక్షించి అవసరమైనా మందులను రైతులకు ఉచితంగా అందించారు.ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ కె రఘువీర్,పశుమిత్రులు కె శారదా బి చిన్ని బి సునీత గోపాలమిత్రలు పి వెంకటేశ్వర్లు, రాజు సమ్మయ్య మరియు గ్రామ పాడిరైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల షాద్ నగర్‌లో జాతీయ బాలికా దినోత్సవం





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 24:** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రభత్వ డీగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు ఎల్. కమల ఆధ్వర్యంలో పోస్టర్ ప్రజెంటేషన్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భశీగా డాక్టర్ కమల ప్రసంగిస్తూ బాలికల ఆత్మ స్థైర్యాన్ని పెంపొశీదించుకుని అన్నిరంగాలలో చురుకుగా పాల్గొని ధైర్యాన్ని కలిగి అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఆడపిల్లలు సహజంగా సహనము కలిగి తన బాధ్యతలను నిర్వర్తి స్తుందని. తగు భద్రతలను తెలుసుకుని ప్రమాదాలను గుర్తించి నేటి బాలికలు అప్రమత్తంగా ఉంటూ విద్యలో రాణించాలని తమ ప్రతిభను చాటుకోవాలని విద్యార్థులకు సూచించారు. వైస్ ప్రిన్సిపల్ పాలాది శ్రీనివాసులు బాలికా శిశు దినోత్సవం -2026 థీమ్ అయిన సుస్థిర భవిష్యత్తు కోసము బాలికల సాధికారత అనే అంశం గురించి వివరించారు.మహిళా సాధికారత కోఆర్డినేటర్ డాక్టర్ జయ కాగడ పూర్వకాలంలో శిశు బాలికల పరిస్థితి మరియు ఆధునిక కాలంలో శిశు బాలికల పరిస్థితి వివరించారు. సాంస్కృతిక శాఖ కోఆర్డినేటర్ డాక్టర్ రవి ప్రసాద్, బాలికలు- నైతిక విలువలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నదిరా, కృష్ణవేణి, చామంతి, అరుణ, సుస్మిత, యాదగిరి, నాగలింగం ,మురళి అధ్యాపకులు పాల్గొన్నారు.

## బీసీ సేనను మరింత బలోపేతం చేస్తాం

- షాద్ నగర్‌లో వార్డు వార్డులో బిసి సేన కమిటీల ఏర్పాటు
- నియోజకవర్గ ఇన్చార్జ్ జయ శ్రీకాంత్ వెల్లడి





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 24:** షాద్‌నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా బీసీ సేనను మరింత పటిష్టంగా విస్తరిస్తామని బీసీ సేన నియోజకవర్గ ఇన్‌చార్జి జయ శ్రీకాంత్ తెలిపారు.మహిళల్లో రాజకీయ, సామాజిక చైతన్యానికి బాటలు వేస్తూ బీసీ సేన చేపడుతున్న కార్యక్రమానికి విశేష ప్రజాదరణ స్పందన లభించిందని స్పష్టం చేశారు.ఈ క్రమంలో షాద్‌నగర్ టౌన్ పరిధిలోని 17వ వార్డు నెహ్రూ నగర్ కాలనీ, 22వ వార్డు రతన్ కాలనీలలో బీసీ సేన మహిళ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.జాతీయ బీసీ సేన షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కమ్మరి సరస్వతి ఆధ్వర్యంలో, బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్కా కృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను ఆదేశాల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేశారు.మహిళలను కేవలం ఓటర్లుగా మాత్రమే కాకుండా... నిర్ణయాలు తీసుకునే నాయకత్వ స్థాయికి తీసుకురావాలన్న లక్ష్యంతోనే బీసీ సేన పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.వార్డు స్థాయిలో మహిళల బాధ్యతలు17వ వార్డు నెహ్రూ నగర్ కాలనీ మహిళ కమిటీలోఅధ్యక్షురాలిగా పురందుల యాదమ్మ,ఉపాధ్యక్షురాలిగా ఈ మంగమ్మ,కార్యదర్శిగా కుమ్మరి లక్ష్మి,ప్రధాన కార్యదర్శిగా గోష్క జ్యోతి,కోశాధికారిగా వరలక్ష్మిలను ఎన్నుకున్నారు.అలాగే 22వ వార్డు రతన్ కాలనీ మహిళ కమిటీలోఅధ్యక్షురాలిగా కమ్మదనం మాధురి,ఉపాధ్యక్షురాలిగా వట్టెం మాధవి,ప్రధాన కార్యదర్శిగా భవాని,కార్యదర్శిగా గౌస్య బేగం,కోశాధికారిగా పర్వీన్ బేగంలను ఎంపిక చేశారు.ముఖ్య అతిథులుగా హాజరైన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా, ఆలియా సుల్తానా మాట్లాడుతూ...మహిళలు రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులైతేనే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఇప్పటికే మండలాల స్థాయిలో బీసీ సేన కమిటీలు ఏర్పాటు చేశామని, ఇకపై షాద్‌నగర్ టౌన్‌లో ప్రతి వార్డులో కమిటీలను ఏర్పాటు చేసి బీసీ సేనను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ పరిణామంతో మహిళా రాజకీయ చైతన్యం కలిగిందని పలువురు ఆశ భావం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన వారు బీసీ సేన నియమ నిబంధనలు పాటించి బీసీల చైతన్యం , సామాజిక, రాజకీయ, మహిళల సాధికారత అభ్యున్నతికి తమ వంతుగా కృషి చేస్తామని ఆశ భావం వ్యక్తం చేశారు. తమపై విశ్వాసం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు క్షేత్రస్థాయి కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ టౌన్ కార్యదర్శి పద్మ, మూడవ వార్డు అధ్యక్షురాలు కే. శారదతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ప్రధాన న్యాయమూర్తులు

**తొలి అక్షరం/వరంగల్, జనవరి 24:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని హన్మకొండ,వరంగల్,ములుగు,జనగామ,మహబూబాబాద్,భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవాలయ స్నపన మండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాదాయ శాఖ ఉప కమీషనర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన రామల సునీత ని దేవాలయ చైర్మన్ డావ బి.శివసుబ్రహ్మణ్యమ్ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న,గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి,ఓరుగంటి పూర్ణచందర్,మోతుకూరి మయూరి రామేశ్వర్రావు,నార్ల సుగుణ,అనంతుల శ్రీనివాస్,బింగి సతీష్,అనంతుల శ్రీనివాస్,అర్చకులు భద్రకాళి శేషులు పుష్పగుచ్ఛాలు అందజేసి దుశ్శాలువలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.








## భీమదేవరపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్ష



**తొలి అక్షరం/హనుమకొండ జిల్లా ,జనవరి 24:**భీమదేవరపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ మాచర్ల కుమారస్వామి అధ్యక్షతన, ఎం పి డి ఓ వీరేశం ముఖ్యఅతిథిగా భీమదేవరపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చి మొదలు పెట్టని లబ్ధిదారులను పిలిపించి త్వరలో మొదలు పెట్టాలని సూచించడం జరిగినది. తాపీ మేస్త్రీల ను పిలిపించి మొదలు పెట్టినటువంటి ఇండ్లని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎ ఈ జనార్ధన్, ఉప సర్పంచ్ ఐలయ్య, సెక్రటరీ రాజు, వార్డు సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర 2026 పోస్టర్ ఆవిష్కరించిన బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్

- ఉప సర్పంచ్ ఎర్ర సుజాత -రాజు



**తొలి అక్షరం/ నెక్కొండ జనవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బంజరపల్లి గ్రామం సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో జనవరి 28-01-2026 నుండి 31-01-2026వరకు జరుగుతున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహా జాతరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి... జాతరకు ప్రతి గ్రామం నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలని ఆహ్వానం పంపియడం జరిగింది.... ఇట్టి ఆహ్వానాన్ని పోస్టర్ల ద్వారా తెలంగాణలోని అన్ని గ్రామాలకు విడుదల చేయడమైనది...పోస్టర్లను గ్రామ సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ , ఉప సర్పంచ్ ఎర్ర సుజాత- రాజు, జనగాం వెంకటేశ్వర్లు,విక్రమ్ రాజ్ కుమార్, పొన్నాల స్వామి,అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి ఈ మహా జాతరకం వేలాది సంఖ్యలో బయలుదేరి జాతరను దిగ్విజంగా చేయగలరని కోరడం జరిగింది.

## ప్రజల ప్రాణాల కోసం వైన్స్‌లు బెల్ట్ షాపుల మీద మునుగోడు MLA రాజగోపాల్ రెడ్డి చేస్తున్న పోరాటం న్యాయమైనది .....

**తొలి అక్షరం:వలిగొండ, జనవరి, 24:** పేద ప్రజల ఆరోగ్యాన్ని వారి కుటుంబ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 24 గంటలు మద్యం పర్మనెంట్ రూమ్ లు అందుబాటులో ఉండకుండా రాజగోపాల్ రెడ్డి గారు చేస్తున్న పోరాటం న్యాయమైనదీ అవసరం అయితే వైన్స్ షాపుల ఓనర్లకు జరిగే నష్టాన్ని కూడా తన సొంత డబ్బులు ఇచ్చి అద్దుకుంటా అనడం నిజంగా అభినందనీయం ఇలాంటి న్యాయమైన పోరాటానికి మద్దతుగా ఉంటాం అని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి , అడ్వకేట్ రాము బండారి అన్నారు ఇది ఒక మునుగోడుకే పరిమితం కాకుండ మన మీరూ గారి సహకారంతో భువనగిరి నియోజక వర్గం లో బెల్ట్ షాపులను మూసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు ప్రజలు అధికారులు ప్రతిపక్ష నాయకులు కూడ ఇలాంటి ఉద్యమాలలో పాల్గొని తెలంగాణ మొత్తం లో ఇలాంటి నిబంధనలు అమలుచేయాలని వైన్స్ షాపుల ఓనర్ లు కూడ లాభాల గురించి ఆలోచించకుండా ప్రజల ప్రాణాల కోసం కూడ ఆలోచించాలని తెలిపారు .



## రామన్న కుంట తండా మృతుడి పార్థివ దేహానికి నివాళులర్పించిన రామన్న కుంట తండా సర్పంచ్ గుగులోత్ రేణుక -వీరన్న



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని రామన్న కుంట తండ(రేసుల బోడు తండ) గ్రామానికి చెందిన ఆంగోత్ సేవ్య అనారోగ్యంతో మృతిచెందా రు. వారి మృతుడి ప్రార్థీవ దేహానికి రామన్న కుంట తండా సర్పంచ్ గుగులోతు రేణుక - వీరన్న పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించారు వారి వెంట ఉప సర్పంచ్ నీల పుల్య, వార్డు మెంబర్ గుగులోతు భిక్య , అనిత - నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర పోస్టర్ ఆవిష్కరణ

**- వాగ్య నాయక్ తండ సర్పంచ్ బాజు మిట్టు నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 24:** మండల పరిధిలోని భాగ్య నాయక్ తండ సర్పంచ్ బాజు మిట్టు నాయక్ ఆధ్వర్యంలో జనవరి 28-01-2026 నుండి 31-01-2026వరకు జరుగు శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహా జాతరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరకు ప్రతి గ్రామం నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలని ఆహ్వానం పంపియడం జరిగింది. ఇట్టి ఆహ్వానాన్ని పోస్టర్ల ద్వారా తెలంగాణలోని అన్ని గ్రామాలకు విడుదల చేయడమైనది. మేదరం జాతర ప్రయాణంలో భక్తులు ఎలాంటి అవకతవకలు లేకుండా ఇబ్బందులు పడకుండా సకాలంలో సుఖంగా ఇంటికి చేరుకోవాలని కోరుకుంటూ పోస్టర్లను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ బాజుమిట్టు నాయక్ మరియు వార్డు మెంబర్లు ఆవిష్కరించడం అయినది.

## సాధ్వి రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో సామాజిక స్పృహ

**- విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 24:** నేటి బాలలే రేపటి పౌరులని, అక్షర జ్ఞానంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి, తన కుమార్తె పుట్టినరోజున వినూత్నంగా చాటుకున్నారు టిడబ్ల్యుజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి. తన కుమార్తె సాధ్వి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, శనివారం కొందుర్గు మండలం గంగన్నగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ రెడ్డి - గౌతమి దంపతులు మాట్లాడుతూ.. విలాసవంతమైన వేడుకలకు దూరంగా ఉండి, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తోడ్పాటునందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. "చదువుకు పెద్దపీట వేసినప్పుడే దేశం పురోగమిస్తుంది. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నదే మా ఆకాంక్ష" అని వారు పేర్కొన్నారు.వృత్తిరీత్యా జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తూనే, తన సొంత గ్రామంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం సాయినాథ్ రెడ్డి చేసిన ఈ కృషిని గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి (పిఏసిస్) చైర్మన్ దామోదర్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ పల్లె హనుమంతు గ్రామ పెద్దలు తూంపల్లి గోపాల్ రెడ్డి, తుప్పగూడెం రవీందర్ రెడ్డి, రాసూరి మధు యువ నాయకులు ఇంద్రా రెడ్డి బాలరాజ్ ,మరియు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించిన హనుమకొండ జిల్లా కలెక్టర్

**• పాల్గొన్న యూనియన్ రాష్ట్ర,జిల్లా నాయకులు**



**తొలి అక్షరం/హనుమకొండ జిల్లా ,జనవరి 24:** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల 2026 డైరీని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్కరించారు. హనుమకొండ సుబేదారిలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ...ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారదిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని అన్నారు.తన చేతుల మీదుగా జర్నలిస్టుల డైరీఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు.మెరుగైన సమాజం కోసం ప్రతిఒక్కరు భాద్యతగా ఉండలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్లాడుతూ..జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ,యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వేణుమాధవ్,కంకనాల సంతోష్,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి,జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం,జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి సాయిరాం,డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,ఎంఏ. నయీం,జిల్లా కార్యవర్గ సభ్యులు పులికంటి రాజేందర్,అల్లె రామారావు,ఎంఎ. వాజీద్,తాళ్ల రవి,ఎండి.ఖాదర్ పాషా,నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సేవా సంకల్పంతో 10 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి సిద్ధం

## బీజేపీ పార్టీ అభ్యర్థి బీసీ మహిళా భాగ్యలక్ష్మి వెల్లడి



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 24:** మీ ఆశీర్వాదం...మీ మద్దతుతోనే షాద్ నగర్ మున్సిపల్ 10 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా బరిలోకి దిగుతున్నానని అధికారికంగా మాజీ సైనికుడి హరి భూషణ్ సతీమణి భాగ్యలక్ష్మి వెల్లడించింది.గత ఐదేళ్లుగా తన భర్త హరి భూషణ్ పటేల్ ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,భారత సైన్యంలో 18 సంవత్సరాల పాటు నిరంతరంగా సేవలందించి అనేక మెడల్స్ సాధించిన అనంతరం ఉద్యోగ విరమణ చేసి భారతీయ జనతా పార్టీలో చేరిన హరి భూషణ్ పటేల్ గత ఐదేళ్లుగా పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడిగా పనిచేస్తూ...పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రజల ఆదరభిమానాలను గెలుచుకున్నారు.అదే సేవా మార్గాన్ని తాను కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్న భాగ్యలక్ష్మి, మాజీ సైనికుడి సతీమణిగా, ఆర్మీ స్కూల్ టీచర్‌గా సేవలందిస్తున్నారని తెలిపారు.ప్రజాసేవే తన జీవిత లక్ష్యమని, రాజకీయాల్లోకి రావడానికి ప్రధాన కారణం ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కార మార్గం కల్పించాలని సంకల్పం పెట్టుకున్నానని,నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా పని చేస్తానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడి ఇంటికీ చేరేలా ముందుండి కృషి చేస్తానని తెలిపారు.మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ముఖ్యంగా ఎస్సీ వర్గాలు మరియు మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక స్వావలంబన కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని వివరించారు.మీ నమ్మకం,మీ ఆశీర్వాదం ఉంటే ఏ పని అయినా సాధ్యం.మీ మద్దతుతో గెలిచి 10 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానంటూ ఓటర్లను హృదయపూర్వకంగా కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ నరసింహారావు

**• చోరీలకు తెగబడిన అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్**

**• రూ. 51 వేల నగదు, బంగారం స్వాధీనం**

**• సిబ్బందిని అభినందించిన ఏసీపీ**



**తొలి అక్షరం/హనుమకొండ జిల్లా ,జనవరి 24:** ఇండ్ల తాళాలు పగలగొట్టి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడిని హనుమకొండ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.హనుమకొండ ఏసీపీ పి. నరసింహారావు విలేకరుల సమావేశంలో నిందితుడి అరెస్ట్ వివరాలను వెల్లడించారు.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలానికి చెందిన గూగులోతు నవీన్ వృత్తిపరంగా దొంగతనాలు చేయడమే పనిగా పెట్టుకున్నాడు. 2023 నుంచి ఇప్పటివరకు ఇతనిపై సుమారు 17 దొంగతనాల కేసులు ఉన్నాయి.గతంలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినా,నిందితుడి తీరులో మార్పు రాలేదు.ఇటీవల సంక్రాంతి సెలవులను ఆసరాగా చేసుకుని హనుమకొండ, మట్టేవాడ,హైదరాబాద్ లోని కుషాయిగూడ పరిధిలో వరుస చోరీలకు పాల్పడ్డాడు.మరోసారి దొంగతనం చేసే ఉద్దేశంతో శుక్రవారం హనుమకొండ బస్టాండ్ కు వచ్చిన నవీన్ ను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచి 12 గ్రాముల బంగారం ఆభరణాలు, రూ. 51,000 నగదుతో పాటు తాళాలు పగలగొట్టడానికి ఉపయోగించే పట్కార్, స్క్రూడ్రైవర్లు, ఐరన్ రాడ్లను స్వాధీనం చేసుకున్నారు.జాతరలు,సెలవుల సమయంలో ప్రజలు ఊర్లకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు.విలువైన బంగారు ఆభరణాలు,నగదును ఇళ్లలో ఉంచకుండా తమ వెంట తీసుకెళ్లడం లేదా సురక్షితమైన లాకర్లలో ఉంచుకోవడం మంచిదని హితవు పలికారు.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది హరిప్రసాద్,కుమార్లను ఏసీపీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులను ప్రకటించారు.ఈ సమావేశంలో హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్,ఎస్సైలు పరశురాం,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో మాక్ పార్లమెంట్

**• పార్లమెంట్ స్పీకర్‌గా ఈదునూరి వెన్నెల**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని, ప్రిన్సిపల్ జి.శ్రీదేవి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల(బాలికల)పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'మాక్ పార్లమెంట్ 'లో పార్లమెంట్ స్పీకర్ గా ఈదునూరి వెన్నెల, వివిధ శాఖల మంత్రులుగా బి.సాత్విక, ఎం.అక్షర, జి.లహరి, ఎన్.చందన, ఎం.బిందులు వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి శ్రీదేవి మాట్లాడుతూ...పార్లమెంట్ అనేది చట్టాన్ని రూపొందించే సంస్థ అని, సాధారణంగా పార్లమెంటు ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తూ, చట్టాలను రూపొందించి, విచారణల ద్వారా కార్యనిర్వాహక ప్రభుత్వాన్ని పర్యవేక్షించడం ప్రధానపాత్ర అని తెలిపారు. విద్యార్థులకు పార్లమెంట్ వ్యవస్థ, రాజ్యాంగంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఇటువంటి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సమకాలీన సమస్యలపై విద్యార్థులకు అవగతం కలుగుతుందని విమర్శలు, ప్రతి విమర్శలతో మేధోశక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని, గౌతమి, దివ్యశ్రీ, లావణ్య, ధర్మనాయక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన చిన్న కొర్ర్పోల్ మరియు చెరువు ముందు తండా సర్పంచ్‌లు

**• బానోత్ అనిత,- బద్రి నాయక్, కునుసోత్ మంగమ్మ- శ్రీనివాస్ నాయక్.**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పుల్ గ్రామంలో సిఏ ఎలుక ప్రసన్న -సాంబయ్య, సాంబయ్య మాతృమూర్తి ఎలుక లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన చిన్నకోర్పోల్ మరియు చెరువు ముందు తండా గ్రామ సర్పంచులు బానోత్అనిత బద్రునాయక్, కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్ లు మాతృమూర్తి పార్దివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ నాయకులు పబ్బతి సుధాకర్, బానోతు అనిత- బద్రు నాయక్,కాసాని అశోక్, ఎలుక సూరయ్య, గుగులోతు శ్రీను, అన్న బోయినరాజు, బానోతు మోహన్, కొండపల్లి వెంకట్రెడ్డి, కోయ్యడ రాజు, చింతల వేణుగోపాల్, కొయ్యడ ఐలయ్య, గంగపురి చంద్రమౌళి,కొయ్యడ బిక్షం, తొగరు ఆగమల్లు, చిరబోయిన ఏకాంబరం, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌లో అంగన్వాడి టీచర్‌తో కొత్త సర్పంచ్‌కి సన్మానం

**• చెరువు ముందు తండా సర్పంచ్ కునసోత్ మంగమ్మ- శ్రీనివాస్, ఉప సర్పంచ్ మూడు మంగమ్మ- రాజేందర్.**





**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందు తండా గ్రామపంచాయతీ లో అంగన్వాడి టీచర్ బానోత్ అరుణ నూతనంగా ఎన్నుకోబడిన చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్ మరియు ఉపసర్పంచ్ మూడు మంగమ్మ -రాజేం దర్ లను శాలువాతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి సెంటర్లో వసంత పంచమి పురస్కరించుకుని చిన్న పిల్లలకి అంగన్వాడీ టీచర్ బానోతు అరుణ, సర్పంచ్ కునుసోత్ మం గమ్మ - శ్రీనివాస్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించడం తో పాటు అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకి నూతన వస్త్రాలను బహుకరించిన చెరువు మందు తండా సర్పంచ్ కునుసోతు మంగ మ్మ - శ్రీనివాస్, ఉప సర్పంచ్ మూడు మంగమ్మ-రాజేందర్‌లతోపాటు సుగుణ,జాన్యలు పాల్గొన్నారు.

## కడమంచి చెన్నయ్యకు రాష్ట్ర స్థాయి సంకల్ప యువ పురస్కార్

**• రవీంద్ర భారతిలో పురస్కారం అందుకున్న కడమంచి చెన్నయ్య**



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 24:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 3టి టివి సిఇఒ సామాజిక వేత్త కడమంచి చెన్నయ్యను రాష్ట్ర స్థాయి సంకల్ప యువ పురస్కార్ అవార్డుతో ముఖ్య అతిథులుసత్కరించారు.

# ఒక గ్రామం కాదు... జిల్లా మొత్తాన్ని వణికిస్తున్న కోతుల బెడద!

- గ్రామాల్లో భయం... అడవుల్లో నిశ్శబ్దం - కోతుల బెడదను ఎవరు ఆపుతారు?
- కోతుల కాటుతో కదలాలి ప్రభుత్వం... లేదంటే గ్రామాల్లో మనుషులే కనిపించరు!
- అడవుల నుంచి గ్రామాలకి కోతుల దండయాత్ర - ప్రజల ప్రాణాలు ప్రశ్నార్థకం
- రాజుల కొత్తపల్లిలో వృద్ధురాలిపై దాడి... నడుం విరిగి ఆసుపత్రి పాలైన జీవితం
- పేదలు, వృద్ధులకు వైద్యం దూరం... చిన్న ఘటన కూడా ప్రాణాంతకం
- ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే రేపు మరిన్ని కన్నీటి కథలే!





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 24:** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామాలు నేడు ఒక నిశ్శబ్ద భయాన్ని మోస్తున్నాయి. అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామాల్లోకి చొరబడి ప్రజల జీవనాన్ని భయంకరంగా మార్చేస్తున్నాయి. ఇళ్ల పైకప్పులపై, రహదారులపై, పొలాల్లో నిర్భయంగా తిరుగుతూ పంటలను నాశనం చేయడమే కాదు... మనుషులపైనే దాడులు చేస్తున్నాయి. చిన్నారి నుంచి వృద్ధుడి వరకు ఎవరికీ భద్రత లేకుండా పోయింది. **ఇది ఇక సాధారణ సమస్య కాదు... ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన విపత్తు.** రైతులు నెలల తరబడి చేసిన కష్టాన్ని ఒక్క క్షణంలో కోతులు నాశనం చేస్తున్నాయి. పండిన పంటలు కళ్లముందే పాడవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో పిల్లలను పాఠశాలలకు పంపాలంటే తల్లిదండ్రుల గుండెల్లో భయం కూరుకుపోతోంది. వృద్ధులు ఇళ్ల బయట అడుగు పెట్టాలంటే దేవుడి పేరు చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ భయానక పరిస్థితికి స్పష్టమైన ఉదాహరణగా నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామంలో జరిగిన ఘటన నిలుస్తోంది. ఎడమల కమలమ్మ అనే వృద్ధురాలిపై కోతులు అకస్మాత్తుగా దాడి చేయడంతో ఆమె నడుం విరిగి తీవ్ర గాయాల పాలయ్యారు. శస్త్రచికిత్స చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. **ఇది ఒక వ్యక్తి కథ కాదు... మొత్తం గ్రామానికి వచ్చిన హెచ్చరిక.** రాజుల కొత్తపల్లి గ్రామంలో వృద్ధులు, పేద కుటుంబాలు ఎక్కువ. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే ఆసుపత్రికి వెళ్లే వసతులు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో కోతుల దాడులు కొనసాగితే, చిన్న గాయం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. ఇక్కడ ప్రశ్న స్పష్టంగా ఉంది- ఇంకెన్ని ప్రాణాలు పోతే అధికారులు కదులుతారు? కోతుల బెడదపై గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత శాఖలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. అటవీ, పంచాయతీ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల బాధ్యత ఎవరిదో తెలియని పరిస్థితి నెలకొంది. ఈలోపే గ్రామస్తుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఇది రాజకీయ అంశం కాదు...ఇది అభివృద్ధి వాగ్దానం కాదు...ఇది ప్రజల ప్రాణాల ప్రశ్న. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు ఇకనైనా బాధ్యతగా స్పందించాలి. కోతులను శాస్త్రీయంగా పట్టుకుని అడవుల బాట పట్టించే చర్యలు తక్షణమే చేపట్టాలి. తాత్కాలిక ఉపశమనాలతో సరిపెట్టకుండా, శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి. ఇప్పుడే చర్యలు తీసుకుంటే గ్రామాల్లో జీవితం మిగులుతుంది. ఇప్పుడే స్పందించకపోతే రేపు మరిన్ని కమలమ్మల కథలే వార్తలవుతాయి.

# ఎస్ ఆర్ యూనివర్సిటీ ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమైన స్పార్క్‌రిలో ’26

- జ్యోతి ప్రజ్వలన చేసిన రిజిస్ట్రార్ డా.పి.వెంకట రమణ రావు

**తొలి అక్షరం/హసన్‌పర్తి :జనవరి 24:** హసన్‌పర్తి శివారులోని అనంత సాగర్‌లో ఉన్న ఎస్ ఆర్ యూనివర్సిటీ ప్రాంగణం విద్యార్థుల ఉత్సాహం, సాంస్కృతిక వైభవంతో కళకళలాడింది. యూనివర్సిటీ వార్షిక సాంస్కృతికోత్సవమైన స్పార్క్‌రిలో ’26 వేడుకలు జనవరి 24 నుండి 26 వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. వేడుకల ప్రారంభ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.పి.వెంకట రమణ రావు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆపరేషన్స్ & గ్రోత్ డా. ఆర్. అర్చనా రెడ్డి, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డా. ఏ.వి.వి. సుధాకర్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. అలాగే స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్లు ఎల్. రిషింద్రసాయి, ఏ. సంతోషిని రెడ్డి ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డా. పి. వెంకట రమణ రావు మాట్లాడుతూ...విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి స్పార్క్‌రిలో వంటి సాంస్కృతిక వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహిస్తున్న విద్యార్థి నిర్వాహకులు, సాంస్కృతిక కమిటీలు, అధ్యాపకులు, సహాయక సిబ్బందిని ఆయన అభినందించారు. డా. ఏ.వి.వి. సుధాకర్, మాట్లాడుతూ..తరగతి గదులకు బయట విద్యార్థులు ఆనందం, సృజనాత్మకత, స్నేహభావం, ప్రేరణను అనుభవించే వేదికగా స్పార్క్‌రిలో నిలుస్తుందని తెలిపారు. ఈ మూడు రోజులు ప్రతి క్షణాన్ని విద్యార్థులు ఆనందంగా ఆస్వాదించాలని ఆయన ఆకాంక్షించారు. డా. ఆర్. అర్చనా రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి వేడుకలు అవసరమని ఆమె పేర్కొన్నారు. స్పార్క్‌రిలో ’26 మొదటి రోజున మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలు, ఓపెన్ మైక్, రాంప్ వాక్, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అలాగే ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ వద్ద విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల వంటకాలను ఆస్వాదించారు. మొదటి రోజు “ఎథ్నిక్ రాయల్” థీమ్‌తో విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో మెరిశారు. రెండో రోజు లైవ్ డీజే కార్యక్రమాలు నిర్వహించనుండగా మూడో రోజు ప్రముఖ నృత్యకారుడు పాండు మాస్టర్ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్నారు. అనంతరం ఇండియన్ ఐడల్ గాయకుడు శ్రీరామ్ చంద్ర సంగీత ప్రదర్శనతో స్పార్క్‌రిలో ’26 వేడుకలు ఘనంగా ముగియనున్నాయి. సృజనాత్మకత, ఐక్యత, విద్యార్థి ప్రతిభకు ప్రతీకగా నిలిచే స్పార్క్‌రిలో ’26 వేడుకలు ఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల జీవితంలో మధుర జ్ఞాపకాలుగా నిలవనున్నాయి.






# బ్రహ్మోత్సవాల్లో భాగంగా అన్నసంతార్పణ కార్యక్రమం

- బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి







**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 24:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో గౌరీ సహిత చంద్రశేఖర స్వామి బ్రహ్మోత్సవాలు బ్రహ్మశ్రీ బేతోజు,సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉదయం గణపతి పూజ, ధ్వజారోహణము, కలశ స్థాపనలు, సహస్ర ఘట్టాభిషేకము నిర్వహించడంతో అనంతరం రుద్ర చండి హోమము అనంతరం అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించినారు గ్రామంలో చక్కటి పండుగ వాతావరణం నెలకొన్నది. పురవీధులలో పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించినారు. గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ గ్రామ మాజీ సర్పంచ్ లు గంగుల వెంకట్ రెడ్డి, ఆవుల పద్మ నరసింహ,మాజీ ఎంపీటీసీ రామ్ సునీత శివకుమార్,మాజీ ఉపసర్పంచ్ చల్ల అనిత సత్య ప్రకాష్,వార్డ్ మెంబర్లు బోయిని ఐలమ్మ, ముత్యాల కిషన్, శానగొండ మల్లికార్జున చారి,శానగొండ.రవళి కట్ట కుమార్,గ్రామ పెద్దలు.వల్లే లింగారెడ్డి,వల్లే వెంకట్ రెడ్డి,బత్తుల మాధవరెడ్డి,వల్లే శేఖర్ రెడ్డి,మస్క బాబు,యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల క్రాంతి కుమార్, ఆవుల శ్రీధర్,రుద్ర గణేష్, ఆవుల అశోక్,ఆవుల విజయ్,భజన బృందం,మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనపై ప్రజలకు నివేదిక ఇచ్చిన ఎమ్మెల్యే

**రెండు సంవత్సరాల్లో 1350 కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు**

**మున్సిపల్ ఎన్నికలలో అభివృద్ధికి ఓటు వేయండి.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు**

**టికెట్ల ఎంపిక నిష్పక్షపాతంగా కొనసాగిస్తాం**

**మున్సిపల్ ఎన్నికల్లో అర్హులకే టికెట్లు...టికెట్ రాని వారికి నామినేటెడ్ పదవుల హామీ**





**తొలి అక్షరం /షాద్ నగర్, జనవరి 24:** ఏనాడు కక్ష సాధింపు చర్యలకు తాను పాల్పడలేదని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా ప్రజా పాలన అందించానని షాద్నగర్ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే శంకర్ అన్నారు. రెండేళ్ల పాలనపై ప్రజలకు స్పష్టమైన నివేదిక ఇచ్చారు. రెండేళ్లలో 1350 కోట్ల నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డానని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పట్టణ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. అభివృద్ధికి ఓటెయ్యండిడధర్మాన్ని గెలిపించండి అంటూ ప్రజాస్వామ్యానికి నినాదం చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తన రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో ఎమ్మెల్యే శంకర్ ప్రజలకు అభివాదం చేస్తూ.. తనకు అందిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ర్యాలీ అనంతరం ఈడెన్ ప్లాజాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తన పాలనపై, రానున్న ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత రెండేళ్ల నా పాలనలో అవినీతి, అక్రమాలకు చోటు ఇవ్వలేదు. ఎవరి వద్ద డబ్బులు వసూలు చేయలేదు. మున్సిపాలిటీ పేరుతో సామాన్యుల ఇండ్లు కూల్చలేదు. శత్రువుకైనా సరే సహాయం చేశాను. ఇది కాంగ్రెస్ పద్ధతిడ ప్రజల పద్ధతి అంటూ తన పాలనను సమర్థించుకున్నారు. గత పాలకుల మాదిరిగా కమిషన్లు, దౌర్జన్యాలు, అక్రమాలు చేయలేదని స్పష్టం చేశారు. నాకు ప్రజలే బాసులుడ ప్రజలు చెప్పేదే నాకు వేదమని వ్యాఖ్యానించారు. రెండేళ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు 1350 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే శంకర్ వెల్లడించారు. మొదటి విడతగా మున్సిపాలిటీలో 88 కోట్లు, రెండో దశలో 18 కోట్లు, మూడో దశలో సుమారు 25 కోట్ల వరకు నిధులు తెచ్చినట్లు వివరించారు. మరో 80 కోట్ల వరకు నిధులు సాధించే ప్రయత్నం చేస్తున్నానని, నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని చెప్పారు. రోడ్ల పరిస్థితిపై మాట్లాడుతూడ గత పాలనలో ఓల్డ్ హైవే రోడ్డుపై వరి నాటిన ఘటన ప్రజలకు గుర్తుండే ఉంటుంది. ఈరోజు నియోజకవర్గంలో రోడ్లు ఎలా ఉన్నాయో ప్రజలే చెబుతారఅంటూ తన పాలనకు ప్రజలే సాక్షులని అన్నారు. **టికెట్ల ఎంపిక నిష్పక్షపాతంగా కొనసాగిస్తాం** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ల ఎంపిక పూర్తిగా నిష్పక్షపాతంగా జరుగుతుందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. “నిరంతరం ప్రజల మధ్య ఉండి సేవ చేసిన వారికే టికెట్లు. సెలక్షన్ కమిటీ, ప్రత్యేక సర్వేల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. ఇందులో నా ప్రమేయం ఉండదని తెలిపారు. టికెట్ రాని వారికి పార్టీ పదవులు లేదా ప్రభుత్వ నామినేటెడ్ పదవులు తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగదని, పార్టీ నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర కాశీనాథ్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, మహమ్మద్ అలీ ఖాన్, బాబర్ కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్వర్ పాషా, దామోదర్ రెడ్డి, గంద్రతి బాలరాజ్ గౌడ్, జంగా నరసింహా యాదవ్, రఘునాయక్, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్, నలమూని శ్రీధర్, మనీష్, జితేందర్ రెడ్డి, అందే మోహన్, దిలీప్, నాగరాజు, శ్రావణి, వర్ష, అసద్ ముఫ్తార్ అలీ, ముబారక్ అలీ ఖాన్, సయ్యద్ ఖదీర్, జంగారి రవి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, రాయకల్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గంగన్న గూడ గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రామ, మండలం ప్రజలు అభిమానులు



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 24:** మంచి మనసున్న మారాజు పిలవగానే పలికి మంచి స్వభావం గల వ్యక్తి కష్ట విలువ తెలిసిన మంచి వ్యక్తి గంగన్న గూడ గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి యువ నాయకుల అభిమాని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి, స్వయంకృషితో ముందుకు వస్తున్న వ్యక్తి, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న గంగన్న గూడ గ్రామ సర్పంచ్, పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ,గ్రామ లోని ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న కొందుర్గు మండలం గంగన్న గూడ గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి యొక్క ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మీ మండలం, గ్రామం అభిమానులు, నియోజవర్గ ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.

# సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో ‘టెక్నోటోపియా 2.0’ సందడి





- అట్టహాసంగా ‘కాయిన్’ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి24:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బోడుప్పల్‌లోని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ‘టెక్నోటోపియా 2.0‘ డిజిటల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కాయిన్ (కాయిన్ సెంటర్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ నర్చర్) కేంద్రాన్ని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ సుమన్, డాక్టర్ రాంజీ పల్లెలతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. **ప్రయోగాత్మక విద్యే ప్రాధాన్యం:** ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. పుస్తక జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ లెర్నింగ్, హ్యాండ్స్-ఆన్ అనుభవం విద్యార్థులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ‘కాయిన్’ సెంటర్ ద్వారా విద్యార్థులు పరిశ్రమ నిపుణులు, మెంటార్ల పర్యవేక్షణలో కొత్త ప్రోటోటైప్‌లు తయారు చేయడం, వాస్తవ సమస్యలకు పరిష్కారాలు కనుగొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. **స్టార్టప్‌లతో ఒప్పందాలు:** విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికతపై అవగాహన కల్పించేందుకు పాఠశాల యాజమాన్యం కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా ప్లేబిక్, డిజైనర్, డీప్ ఫ్యాక్ట్స్, అవినై న్యూరోటెక్, కోడె బ్లూ వంటి ప్రముఖ స్టార్టప్‌లతో అవగాహన ఒప్పందాలు (మౌస్) కుదుర్చుకున్నారు. దీనివల్ల విద్యార్థులకు రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), న్యూరో టెక్నాలజీ, డేటా సైన్స్ వంటి రంగాల్లో లోతైన అవగాహన కలుగుతుందని వివరించారు. **ఆకట్టుకున్న 159 ప్రాజెక్టులు:** ఈ ప్రదర్శనలో మొత్తం 305 మంది విద్యార్థులు పాల్గొని, తమ మేధస్సుకు పదును పెట్టి రూపొందించిన 159 ప్రాజెక్టులను ప్రదర్శించారు. **ప్రధాన విభాగాలు:** రోబోటిక్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, గేమ్ డిజైన్, యానిమేషన్. **మెంటార్ల ప్రశంసలు:** ఐఎస్‌బీ, ఐఐఎం కలకత్తా, ఐఐటీ హైదరాబాద్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి వచ్చిన నిపుణులు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి, వారికి తగు సూచనలు చేశారు. బోడుప్పల్ ప్రాంతంలో స్టీమ్ విద్యను ప్రోత్సహించడంలో సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ఒక వినూత్న వేదికగా నిలుస్తోందని పాఠశాల ప్రతినిధులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# ఆళ్లగడ్డ డీఎస్పీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

### నడి రోడ్డుపైనే బైఠాయించిన వెల్త్ అండ్ హెల్త్ ఫైనాన్సు బాధితులు

### బాధితులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని డిఎస్పి ప్రమోద్ సూచన

### మోసపోయిన బాధితులకు న్యాయం చేస్తామన్న ఎమ్మెల్యే అఖిల ప్రియ





**తొలి అక్షరం/ఆళ్లగడ్డ జనవరి24:** వర్క్ హోం పేరుతో బాధితుల నుంచి కోట్లాది రూపాయల డబ్బులు వసూలు చేసి మోసం చేసిన కేసులో తమకు న్యాయం చేయాలని దొర్నిపాడు మండలంకు చెందిన వెల్త్ అండ్ హెల్త్ ఫైనాన్సు సొల్యూషన్ బాధితులు మరోసారి రోడ్డు ఎక్కారు. శనివారం దొర్నిపాడు నుంచి దాదాపు 200 మంది బాధితులు, మహిళలు ఆళ్లగడ్డ డి.ఎస్.పి కార్యాలయం ఎదుట నడిరోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. తాము మోసపోయి రూ.కోట్లను పోగొట్టుకున్నామని నిందితులపై కేసు నమోదు చేసి నెలలు గడుస్తున్న తమ డబ్బు తమకు అందలేదంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ వాహనానికి సంబంధించిన అద్దాన్ని పగలగొట్టిన ఘటనలో సంబంధం లేని వారిపై కూడా పోలీసులు కేసులు నమోదు చేయడం దారుణం అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై పెట్టిన కేసులు తీసివేయడంతో పాటు తమ డబ్బులు తమకు ఇప్పించాలని తమకు న్యాయం జరిగే వరకూ రహదారిపై నుంచి తప్పుకోమన్నారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా రాకపోకలు ఆగిపోయాయి. ఈ దశలో డి.ఎస్.పి ప్రమోద్ కుమార్ అక్కడికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. బాధితులకు న్యాయం చేస్తామని కోర్టులో కేసు విచారణ జరుగుతుందని నిందితులు ఇంకా జైల్లోనే ఉన్నారని వారి ఆస్తులను జప్తు చేశామని, బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశామని డిఎస్పి అన్నారు. చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకోవద్దని విచారణ చేసిన తర్వాత సంబంధం లేని వారిపై కేసులు తీసివేయడం జరుగుతుందన్నారు. తమపై నమ్మకం ఉంచే విచారణకు సహకరించాలని ఆయన బాధితులను కోరారు. నిరసన ప్రక్రియ కొనసాగుతుండగానే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ డిఎస్పి కార్యాలయం దగ్గరికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు, డిఎస్పి ప్రమోద్ తో ఎమ్మెల్యే మాట్లాడారు. బాధితులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి విషయం తీసుకెళ్తామని ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా బాధితుల తరఫున కమిటీ ఏర్పాటు చేసుకొని రావాలని కమిటీ సభ్యులను ప్రభుత్వం దగ్గరికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. **వెల్త్ అండ్ హెల్త్ ఫైనాన్సు సొల్యూషన్స్ బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యం......** వెల్త్ అండ్ హెల్త్ సొల్యూషన్ బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని డిఎస్పి ప్రమోద్ తెలిపారు. డి.ఎస్.పి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాము బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉన్నామన్నారు. 2023లో స్కాం జరిగిందని అప్పటినుండి నిందితులు కొనుగోలు చేసిన స్థిరాచరాస్తులను స్వాధీనం చేసుకుని కోర్టుకు సమర్పించామన్నారు. మొత్తం 24 బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశాము . 2023 కంటే ముందున్న ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని బాధితులు కోరుతున్నారని ఇలా చేయడం చట్ట ప్రకారం సాధ్యం కాదన్నారు. తాము చేసిన విచారణలో దాదాపు 1100 మంది బాధితులు ఉన్నారని, సుమారు 35 కోట్ల మేర ఫ్రాడ్ చేసిన అమౌంట్ తేలిందని డిఎస్పి తెలిపారు. ఈ కేసును త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఒక ఎస్సైకి బాధ్యతలు అప్పగించామని పై స్థాయిలో ఉన్న అధికారుల దృష్టికి కేసు తీవ్రతను తీసుకెళ్తూ బాధితులకు న్యాయం జరిగేలా చేసేందుకు కృషి చేస్తున్నాం. బాధితులు ఆవేశం తప్పుడు విధానాలను అవలంబిస్తే చట్టప్రకారం ముందుకెళ్తామన్నారు.

# స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల





**తొలి అక్షరం/డోన్ జనవరి24:** డోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామంలో స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణకు కీలకమైన చర్య ప్రారంభమైంది. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన నూతన “స్వచ్ఛ రథం” వాహనాన్ని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “తుక్కు ఇవ్వండిడ సరకులు తీసుకోండి” అనే నినాదంతో ఈ స్వచ్ఛ రథం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తుంది. ప్రజలు తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే, వాటి బదులుగా నిత్యావసర సరుకులను రథం సిబ్బంది అందజేస్తారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాలను తగ్గించాలంటే ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే వ్యర్థాల సరైన నిర్వహణ తప్పనిసరిగా అమలు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు .ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో శుభ్రత మరింత మెరుగుపడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా గణనీయమైన తోడ్పాటు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉడుములపాడు సర్పంచ్ భర్త రామాంజనేయులు,వలసల రామకృష్ణ,శేషారెడ్డి,ఓం ప్రకాష్ స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బలగం కొమురయ్యను కలిసిన సర్పంచ్



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 24:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం లోగల గడీల బడిలోషార్ట్ ఫిల్మ్ షూటింగ్ కోసంవచ్చిన బలగం సినీ నటులు బలగంకొమురయ్యని మర్యాదపూర్వకంగా కలిసి వారిని అభినంధించిన సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ గ్రామానికి షూటింగ్ కోసం వచ్చేకళాకారులకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్లజయసుధ స్వామి ,వార్డ్ మెంబెర్ లు, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ ,కళాకారులు మంటి లింగస్వామి ,సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ధాతల సహకారం మరువలేనిది సర్పంచ్ గర్దాస్ విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 24:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోప్రాధమిక పాఠశాల (గడీలబడి )లోవిద్యార్థులు ప్రైవేట్ పాఠశాల లకు దిటుగా ఉండాలనీ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ కోరిక మేరకు ధాతలు సింగణబోయిన యశోద జ్ఞాపకార్ధం వారి కుమారుడు సింగణబోయిన కరుణాకర్ యాదవ్ 35 మంది విద్యార్థులకు టై, బెల్ట్, షూస్ పంపిణి చేశారు. ఉపసర్పంచ్ నల్లజయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లు, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ ,సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా హైస్కూల్లో క్రీడల పోటీలు: కరస్పాండెంట్ మార్టిన్



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 24:** రామన్నపేట మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగినది రామన్నపేట మండల కేంద్రానికి చెందిన మదర్ తెరిసా పాఠశాల క్యాంపస్ నందు విద్యార్థులకు కరస్పాండెంట్ మార్టిన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మానసికంగా దృఢంగా ఉండాలి అంటే విద్యతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమని తెలిపినారు

## రోడ్డు భద్రతను ప్రజా ఉద్యమంగా మార్చడమే “అరైవ్ అలైవ్2026” ముఖ్య లక్ష్యం: ఎస్సై సంధ్య




**తొలి అక్షరం/ఏన్కూర్ జనవరి 25:** మండల పరిధిలో గల కస్తూరి బాలికల విద్యాలయం విద్యార్థుల కోసం రహదారి భద్రతపై ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తాము పాటించడంతో పాటు, ఇతరులను కూడా పాటించేలా ప్రేరేపించాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే అంశాలను విద్యార్థులకు నిర్దేశించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అలాగే తప్పుదారి డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. .

# శాంసన్ స్థానాన్ని ఇషాన్ భర్తీ చేసే అవకాశం

భారత స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ దాదాపు 3 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జట్టులోకి తిరిగి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇషాన్ కిషన్ టీమిండియాలో భాగమయ్యాడు. మొదటి టీ20 మ్యాచ్‌లో విఫలమయ్యాడు, కానీ రెండవ టీ20లో అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. అతడి ఇన్నింగ్స్ సాధారణమని కొట్టిపారేయలేం. ఎందుకంటే ఇలాంటి ఇన్నింగ్స్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ మీద ఒత్తిడి పెంచుతాయి. జట్టులో అసలుసిసలైన వికెట్ కీపర్ బ్యాటర్ కోసం టీమిండియా చాలా ఏళ్ల నుంచి వెతుకుతోంది. మరోవైపు వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం ఎంపికైన ఆటగాళ్లు. కనుక శాంసన్ విఫలం కావడంతో బీసీసీఐ వరల్డ్ కప్ లో ఇషాన్ కిషన్ కు ఛాన్స్ ఇవ్వనుందని ప్రచారం జరుగుతోంది. శుక్రవారం రాయ్‌పూర్‌లో జరిగిన సిరీస్‌లోని రెండవ టీ20లో ఇషాన్ కిషన్ కేవలం 32 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 76 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు, సంజూ శాంసన్ సిరీస్‌లోని రెండు మ్యాచ్‌లలోనూ విఫలమయ్యాడు. అతను 2 మ్యాచ్‌లలో వరుసగా 10, 06 పరుగులు చేశాడు. ఇషాన్ ఈ ఇన్నింగ్స్ 2026 టీ20 ప్రపంచ కప్ లో జట్టు ఈక్వెషన్‌ను మార్చే అవకాశం ఉంది. ఇంకా చెప్పాలంటే వికెట్ కీపర్ బ్యాటర్ స్థానానికి తుది జట్టులో రేసులో ఉన్నానని ఇషాన్ కిషన్ సంకేతాలు ఇచ్చాడు. మరోవైపు శాంసన్ వరుస మ్యాచ్ లలో విఫలమవుతూ ఏదో రోజు పెద్ద ఇన్నింగ్స్ ఆడతాడని విమర్శలు సైతం ఉన్నాయి. సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ ఇద్దరూ టీ20 ప్రపంచ కప్ కోసం ఎంపికైన ఇండియా ఆటగాళ్లు అని తెలిసిందే. పొట్టి ప్రపంచ కప్ కంటే ముందు భారత్ ఆడే సిరీస్ న్యూజిలాండ్‌తో జరుగుతోంది. ఈ




టీ20 సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లలో ఇషాన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. రెండవ టీ20లో ఇషాన్ అద్భుతమైన బ్యాటింగ్‌తో ఓపెనింగ్ చేసేందుకు శాంసన్‌కు గట్టి పోటీ ఇస్తున్నాడు. ఈ ఫామ్‌తో ఇషాన్ కిషన్ టీ20 ప్రపంచ కప్‌లో ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేయవచ్చు. లేదా శాంసన్ ను పక్కనపెట్టి ఇషాన్ కిషన్‌కు తుది జట్టులో అవకాశం వచ్చినా ఆశ్చర్యం అక్కర్లేదు. ఇషాన్ ఓపెనింగ్‌కు వస్తే, మిడిల్ ఆర్డర్‌లో శాంసన్‌కు చోటు కష్టం కావచ్చు. ఇషాన్ కిషన్ కూడా వికెట్ కీపర్, దీని కారణంగా సంజుకు సరైన ప్రత్యామ్నాయంగా మారవచ్చు. ఈ పరిస్థితిలో శాంసన్ ప్రతి మ్యాచ్‌లోనూ రాణించక తప్పదు. రాబోయే ప్రపంచ కప్‌లో మరోసారి సంజూకు అవకాశాలు సన్నగిల్లే ఛాన్స్ ఉంది.

# ఇషాన్, సూర్య విధ్వంసానికి పాకిస్థాన్ రికార్డ్ బ్రేక్



రాయ్‌పూర్ టీ20లో భారత్ బ్యాటర్లు సృష్టించిన విధ్వంసానికి పలు ప్రపంచ రికార్డులు బద్దలయ్యాయి. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ టార్గెట్‌ను, టీమ్‌ఇండియా 3 వికెట్లు కోల్పోయి 15.2 ఓవర్లలోనే ఛేదించడం విశేషం. యువ సంచనలం, పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ (76 పరుగులు, 237.50 స్ట్రైక్ రేట్) విధ్వంసాన్ని ప్రారంభించగా, కెప్టెన్ సూర్యకుమార్ (82 పరుగులు, 221.62 స్ట్రైక్ రేట్) కొనసాగించాడు. దీంతో భారత్ 28 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ నెగ్గింది.తాజా మ్యాచ్‌లో సూర్య, ఇషాన్, శివమ్ దూబె చెలరేగడంతో గతంలో పాకిస్థాన్ నెలకొల్పిన ఓ రికార్డ్ బద్దలైంది. దీంతో ప్రపంచ టీ20 చరిత్రలో భారత్ అరుదైన రికార్డ్ నెలకొల్పింది. టీ20 మ్యాచ్‌లో 200ం ఛేదనలో అత్యధిక బంతులు మిగిలుండగా నెగ్గిన జట్టుగా టీమ్‌ఇండియా (ఫుల్ మెంబర్ స్క్వాడ్) సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ మ్యాచ్‌కు ముందు ఈ రికార్డ్ పాకిస్థాన్ పేరిట ఉండేది. 2025లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 205 పరుగుల టార్గెట్‌ను 24 బంతులు ఉండగా ఛేదించింది. తాజా మ్యాచ్‌తో పాక్ రికార్డ్‌ను భారత్ బ్రేక్ చేసింది.ఈ మ్యాచ్‌లో యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా అరుదైన రికార్డ్ సృష్టించాడు. టీ20ల్లో న్యూజిలాండ్‌పై వేగవంతమైన అర్ధ సెంచరీ (21 బంతులు) సాధించిన భారత బ్యాటర్‌గా రికార్డ్ కొట్టాడు. ఈ మ్యాచ్‌కు ముందు ఈ రికార్డ్ ఓపెనర్ అభిషేర్ పేరిట ఉండేది. అతడు ఈ సిరీస్‌లోనే తొలి మ్యాచ్‌లో 22 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకొని రికార్డ్ నెలకొల్పగా, తాజా మ్యాచ్‌తో ఇషాన్ అది బ్రేక్ చేశాడు. టీ20ల్లో దూకుడుకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే కెప్టెన్ సూర్యకుమార్ కొన్ని నెలలుగా ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్నాడు. దీంతో అతడిపై తీవ్ర ఒత్తిడి పడింది. అయితే ఈ సిరీస్‌లో మునుపటి ఫామ్ అందుకున్నాడు. తొలి మ్యాచ్‌లో 32 పరుగులు చేసిన సూర్య, ఇప్పుడు 82లి పరుగులు సాధించాడు. ఈ క్రమంలో సరిగ్గా 487 రోజుల తర్వాత సూర్య టీ20ల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఈ గ్యాప్‌లో 23 ఇన్నింగ్స్‌లు ఆడాడు. అందులో ఒక్కసారి కూడా 50 పరుగుల మార్క్ అందుకోలేదు. దీంతో వరల్డ్‌కప్ ముందు సూర్య ఫామ్‌లోకి వచ్చేశాడని ఫ్యాన్స్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు.




# టీ20 ప్రపంచకప్పు నుంచి పాక్ తప్పుకుంటుందా..?

టీ-20 ప్రపంచకప్పు నుంచి బంగ్లాదేశ్‌ను తప్పిస్తూ ఐసీసీ తీసుకున్న నిర్ణయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) తప్పుబట్టింది. అందుకు నిరసనగా టోర్నీని బహిష్కరించాలని యోచిస్తోంది. ప్రపంచకప్పులో పాల్గొనడంపై తమ ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని పీసీబీ ఛైర్మన్ మోసిన్ నఖ్వీ వెల్లడించారు. టోర్నీని బహిష్కరించాలా, లేదా పాల్గొనాలా అనే విషయాన్ని తమ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ముందు ఉంచుతామన్నారు. ప్రస్తుతం ప్రధాని స్వదేశంలో లేరని, వచ్చాక ఆయన సలహా తీసుకుంటామన్నారు.ప్రభుత్వ నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని నఖ్వీ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వద్దంటే అప్పుడు ఐసీసీ మరో జట్టును ఆహ్వానిస్తుందని విమర్శించారు. ప్రపంచ క్రికెట్‌లో బంగ్లాదేశ్ పెద్ద వాటాదారు అని, ఆ జట్టుకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఐసీసీ పక్షపాత నిర్ణయాలు తీసుకుందని నఖ్వీ ఆక్షేపించారు. పాకిస్థాన్, భారత్ కోసం వేదికలను మార్చి వారికి అనుకూలంగా వ్యవహరించినప్పుడు, బంగ్లాదేశ్ విషయంలో అలా ఎందుకు చేయలేదని నఖ్వీ ప్రశ్నించారు.

# స్మృతి మంధాన పెళ్లి రద్దుపై సంచలన ఆరోపణలు

టీమిండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్ పెళ్లి రద్దు కావడం వెనుక అత్యంత దిగ్భ్రాంతికరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంపై స్మృతి బాల్య మిత్రుడు విధాన మానే చేసిన సంచలన ఆరోపణలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. నవంబర్ 23, 2025న మహారాష్ట్రలోని సాంగ్లీలో స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌ల వివాహం ఘనంగా జరగాల్సి ఉంది. కానీ పెళ్లి రోజే ముహూర్తం ఆగిపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అప్పట్లో స్మృతి తండ్రికి ఆరోగ్యం క్షీణించి ఆస్పత్రిలో చేరడం వల్లే పెళ్లి వాయిదా పడిందని భావించారు. కానీ అసలు కారణం అది కాదని, పలాష్ ముచ్చల్ మోసం చేయడమేనని ఇప్పుడు తేలింది. స్మృతి మంధాన చిన్ననాటి



స్నేహితుడు విధాన మానే ఓ ఇంటర్వ్యూలో పలాష్‌పై సంచలన ఆరోపణలు చేశారు. "పెళ్లి వేడుకలు జరుగుతున్న సమయంలో పలాష్ మరో మహిళతో కలిసి పడకగదిలో రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. ఆ దృశ్యాన్ని చూసి మేమంతా షాక్ అయ్యాం. ఆ సమయంలో అక్కడ ఉన్న భారత మహిళా క్రికెటర్లు ఆగ్రహంతో పలాష్‌ను చితకబాదారు" అని విధాన మానే వెల్లడించారు.కేవలం స్మృతిని మోసం చేయడమే కాకుండా, పలాష్ తన దగ్గర నుంచి కూడా భారీగా డబ్బులు వసూలు చేశాడని విధాన మానే ఆరోపించారు. ఒక సినిమా నిర్మిస్తానని చెప్పి పలాష్ తన దగ్గర రూ. 40 లక్షలు తీసుకున్నాడని, కానీ ఇప్పటివరకు సినిమా తీయలేదని, డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. పెళ్లి రద్దు అయినప్పటి నుంచి పలాష్ తన ఫోన్ కాల్స్ ఎత్తడం లేదని, అతను ఓ పెద్ద మోసగాడని విధాన మానే మండిపడ్డారు.స్మృతి మంధాన కుటుంబం ఈ ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. పలాష్ పెళ్లి చేసుకుని సాంగ్లీలోనే స్థిరపడతాడని తాము ఆశించామని, కానీ అతని అసలు స్వరూపం బయటపడటంతో స్మృతి తండ్రి మనస్తాపానికి గురై అనారోగ్యం పాలయ్యారని సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం స్మృతి ఈ చేదు జ్ఞాపకాల నుంచి కోలుకోవడానికి ప్రయత్నిస్తోంది.

# ఒకే మ్యాచ్‌లో 5 ప్రపంచ రికార్డులు గల్లంతు

రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో టీమిండియా సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా కేవలం 15.2 ఓవర్లలోనే ఊదేశింది. సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ బ్యాట్‌లతో విరుచుకుపడటంతో మైదానంలో పరుగుల వరద పారింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో పాటు ఏకంగా ఐదు భారీ రికార్డులు బద్దలయ్యాయి. కివీస్ బౌలర్లు చుక్కలు చూడగా, భారత బ్యాటర్లు చరిత్ర తిరగరాశారు. భారత యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో ఊచకోత కోశాడు. కేవలం 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, టీ20ల్లో న్యూజిలాండ్‌పై అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన భారత ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. సరిగ్గా 48 గంటల క్రితమే అభిషేక్ శర్మ (22 బంతుల్లో 50) నెలకొల్పిన రికార్డును ఇషాన్ చెరిపేయడం విశేషం.సాధారణంగా పవర్ ప్లేలో ఓపెనర్లు మాత్రమే హాఫ్ సెంచరీలు సాధిస్తుంటారు. కానీ ఈ మ్యాచ్‌లో సంజు శాంసన్ త్వరగా అవుట్ కావడంతో వన్ డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్, పవర్ ప్లే ముగిసేలోపే తన యాభై పరుగులు పూర్తి చేశాడు. తద్వారా పవర్ ప్లేలో హాఫ్ సెంచరీ బాదిన తొలి నాన్ ఓపెనర్ భారత బ్యాటర్‌గా ఇషాన్ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో (ఫుల్ మెంబర్ జట్ల మధ్య) 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా భారత్ నిలిచింది. 209 పరుగుల లక్ష్యాన్ని 28 బంతులు మిగిలి ఉండగానే టీమ్ ఇండియా పూర్తి చేసింది. గతంలో పాకిస్థాన్ (24 బంతులు మిగిలి ఉండగా 205 రన్స్ ఛేజ్) పేరిట ఉన్న రికార్డును భారత్ బద్దలు కొట్టింది.న్యూజిలాండ్ బౌలర్ జాక్ ఫౌల్క్స్ కు ఈ మ్యాచ్ ఒక పీడకల. కేవలం 3 ఓవర్లలోనే 67 పరుగులు సమర్పించుకున్నాడు. టీ20 క్రికెట్ చరిత్రలో ఒక కివీస్ బౌలర్ ఒకే మ్యాచ్‌లో ఇన్ని పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి.

# మళ్లీ రెచ్చిపోయిన హార్దిక్..



టీమిండియా ఆటగాళ్లు మైదానంలో ఎంత దూకుడుగా ఉంటారో, కొన్నిసార్లు మైదానం బయట కూడా అంతే వేడిని ప్రదర్శిస్తుంటారు. తాజాగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20కి ముందు హార్దిక్ పాండ్యాకు సంబంధించిన ఒక వీడియో చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు హార్దిక్ ప్రాక్టీస్ కోసం మైదానంలోకి వస్తున్న సమయంలో, అక్కడ ఉన్న కామెంటేటర్ మురళీ కార్తీక్‌తో ఏదో విషయంలో వాగ్వాదానికి దిగాడు. మొదట సాధారణంగా మొదలైన వీరి సంభాషణ, కొద్దిసేపటికే సీరియస్ చర్చగా మారింది. హార్దిక్ ముఖ కవళికలు చూస్తుంటే అతను చాలా కోపంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.వైరల్ అవుతున్న వీడియోను గమనిస్తే.. హార్దిక్ మాట్లాడుతూ దూరం వెళ్లిపోవడం, మళ్ళీ వెనక్కి వచ్చి మురళీ కార్తీక్ దగ్గర నిలబడి గట్టిగా ఏదో చెప్పడం కనిపిస్తుంది. మురళీ కార్తీక్ కూడా తన వాదనను వినిపించడానికి ప్రయత్నించినప్పటికీ, హార్దిక్ ఏమాత్రం తగ్గలేదు. ఈ వీడియోను షేర్ చేసిన క్రికెట్ సెంట్రల్ అనే ఎక్స్ ఖాతా.. "రాయ్‌పూర్‌లో రెండో టీ20 ప్రారంభానికి ముందు హార్దిక్ పాండ్యా, మురళీ కార్తీక్ మధ్య పెద్ద గొడవ జరిగింది" అని పేర్కొంది. అయితే ఈ గొడవకు గల అసలు కారణం ఏమిటనేది మాత్రం ఇంకా అధికారికంగా తెలియలేదు. కేవలం అది సరదా చర్చా లేక నిజంగానే విభేదాలా అన్నదానిపై స్పష్టత లేదు. మరోవైపు న్యూజిలాండ్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టీ20లో బ్యాట్‌తో 25 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో ఒక వికెట్ తీశాడు. ఇక రాయ్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో టీమ్ ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్లు లక్ష్యాన్ని త్వరగా ముగించడంతో హార్దిక్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ, బౌలింగ్‌లో ఒక కీలక వికెట్ పడగొట్టి తన వంతు సహకారం అందించాడు. ఈ గొడవ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు హార్దిక్ వైఖరిని తప్పుపడుతుంటే, మరికొందరు మురళీ కార్తీక్ ఏమైనా అనవసరమైన ప్రశ్నలు అడిగి ఉంటారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా హార్దిక్ మైదానంలో తన సహచర ఆటగాళ్లపై, ప్రత్యర్థులపై కోపం ప్రదర్శించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఒక సీనియర్ మాజీ క్రికెటర్‌తో ఇలా వ్యవహరించడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ వివాదంపై అటు హార్దిక్ కానీ, ఇటు మురళీ కార్తీక్ కానీ ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

# ఎప్రిల్ 10న స్వయంభు విడుదల



యంగ్ అండ్ డైనమిక్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిపోయే అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ' విడుదల తేదీని చింత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా విడుదలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది వేసవి కానుకగా, ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ పాన్-ఇండియా చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఒక యోధుడి పాత్రలో పరకాయ ప్రవేశం చేయడానికి ఆయన తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు. కేవలం ఫిజిక్ మాత్రమే కాకుండా, యుద్ధ సన్నివేశాల్లో సహజత్వం కోసం విదేశాల్లో కత్తిసాము, గుర్రపు స్వారీ ,విలువిద్యలో ప్రత్యేక శిక్షణ పొందారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజువల్స్ హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటాయని సమాచారం. అయితే తాజాగా నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్ ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను మరో మెట్టు ఎక్కించింది. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న ఈ చారిత్రక గాథ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# బాలకృష్ణ, గోపీచంద్ కాంబినేషన్‌లో 111వ సినిమా

**మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్**



నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ వద్ద మాస్ జాతర మొదలైనట్లే. 'వీరసింహా రెడ్డి' వంటి భారీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న 111వ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే, ఈ సినిమా షూటింగ్ విషయంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న సస్పెన్స్‌కు ఇప్పుడు తెరపడింది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను సుమారు రూ.170 కోట్ల భారీ బ్జడెట్‌తో ఒక చారిత్రక నేపథ్యం ఉన్న కథతో చేయాలనుకున్నారు. కానీ, ప్రస్తుతం మారిన మార్కెట్ పరిస్థితులు, బ్జడెట్ లెక్కల దృష్ట్యా ఆ కథను పక్కన పెట్టి, బాలయ్య ఇమేజ్‌కు సరిపోయే పక్కా మాస్ యాక్షన్ కథను గోపీచంద్ సిద్ధం చేశారు. ఇటీవలే దర్శకుడు వినిపించిన ఈ కొత్త కథకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, వచ్చే మార్చి నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'వృద్ధి సినిమాస్' ధృవీకరించింది. తొలి షెడ్యూల్‌లోనే బాలయ్య మార్క్ అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇక హీరోయిన్ విషయానికి వస్తే, పాత కథ ప్రకారం నయనతారను ఎంపిక చేసినప్పటికీ, ఇప్పుడు కథ మారడంతో ఆమెనే కొనసాగిస్తారా లేక కొత్త హీరోయిన్‌ను తీసుకుంటారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. ఏదేమైనా, బాలయ్య మార్క్ పవర్‌ఫుల్ డైలాగులు, గోపీచంద్ టేకింగ్ కలిసి మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త చాప్టర్ ప్రారంభమైంది : సుస్మిత కొణిదెల



టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ తార స్థాయిలో ఉంటుంది. ఆయన నుంచి సినిమా వస్తుందంటే చాలు... థియేటర్లు పండుగ వాతావరణంతో నిండిపోతాయి. అలాంటి అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్‌గా మారింది.సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లింది. ఫ్యామిలీ ఆడియెన్స్‌కు నచ్చే కామెడీ, మెగాస్టార్ మాస్ టైమింగ్, భావోద్వేగాలకు తగ్గ కథనం కలిసి సినిమాకు బలంగా నిలిచాయి. దీనికి తోడు విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించడం ప్రేక్షకులకు అదనపు ఆకర్షణగా మారింది.బాక్సాఫీస్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ప్రాంతీయ చిత్రాల చరిత్రలోనే అరుదైన రికార్డులను నమోదు చేస్తూ, సంక్రాంతి సీజన్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.

ఇక ఈ ఘన విజయం నిర్మాతలకు కూడా కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ చిత్రాన్ని నిర్మించిన సుస్మిత కొణిదెల, తన నిర్మాణ సంస్థ 'గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్' కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. 'న్యూ చాప్టర్ బిగిన్స్' అంటూ సోషల్ మీడియా ద్వారా ఆఫీస్ ఫొటోలు షేర్ చేస్తూ, భవిష్యత్తులో ఈ బ్యానర్ నుంచి మరిన్ని భారీ సినిమాలు రాబోతున్నాయని సంకేతాలు ఇచ్చారు. షైన్ స్క్రీన్‌తో కలిసి ఈ సినిమాను నిర్మించిన గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, తొలి ప్రయత్నంలోనే ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించింది.




# రాజాసాబ్ నుంచి సహనా సహనా వీడియో సాంగ్ విడుదల

సంక్రాంతి కానుకగా బాక్సాఫీసు ముందుకొచ్చిన చిత్రాల్లో 'ది రాజాసాబ్' ఒకటి. ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కించిన చిత్రమిది. ఇందులోని మెలొడీ 'సహనా సహనా' ఫుల్ వీడియో విడుదలైంది. ప్రభాస్- నిధి అగర్వాల్‌పై రూపొందించిన సాంగ్ ఇది. ఈ చిత్రం మంచి టాక్‌తో ప్రభాస్ మేనరిజాన్ని బాగా ఎలివేట్ చేసింది. మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినమా థియేటర్లలో ఆడుతోంది.

**'కమిటీ కుర్రోళ్లు' తర్వాత నిహారిక కొత్త సినిమా..**

# ఆకట్టుకుంటున్న 'రాకాస' గ్లింప్స్





'కమిటీ కుర్రోళ్లు' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత నిర్మాతగా నిహారిక కొణిదెల మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. ఆమె నిర్మాణ సంస్థ 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై సంగీత్ శోభన్ హీరోగా 'రాకాస' అనే సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.గ్లింప్స్ ప్రారంభంలో "ప్రతీ కథలో ఒక సమస్య, దాన్ని పరిష్కరించడానికి ఒక వీరుడు ఉంటాడు" అంటూ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో మొదలవుతుంది. ఆ వీరుడు తనేనంటూ సంగీత్ శోభన్ ఎలివేషన్ ఇచ్చుకోవడం ఆసక్తి రేపుతుంది. అయితే, ఆ వెంటనే కథ సెటైరికల్, కామెడీ టర్న్ తీసుకోవడంతో గ్లింప్స్ సరదాగా సాగుతుంది. దీన్నిబట్టి సంగీత్ శోభన్ తనదైన కామెడీ టైమింగ్‌తో మరోసారి ప్రేక్షకులను అలరించనున్నట్లు స్పష్టమవుతోంది.

మానస శర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, నిహారికతో కలిసి ఉమేశ్‌కుమార్ బన్సల్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌ను ఏప్రిల్ 3న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.



# వివాదంలో 'బలగం' వేణు..!

'బలగం' వంటి సున్నితమైన, గుండెను తాకే చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న దర్శకుడు, నటుడు వేణు యెల్దండి ఇప్పుడు తన రెండో సినిమా 'ఎల్లమ్మ'తో ఫుల్ బిజీగా ఉన్నారు. తెలంగాణ సంస్కృతి, భక్తి భావాలను నేపథ్యంగా తీసుకుని రూపొందుతున్న ఈ పీరియాడిక్ డ్రామాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్‌ను 'పర్శి' అనే పవర్‌ఫుల్ మాస్ పాత్రలో పరిచయం చేయడం ఇప్పటికే పెద్ద సర్‌ప్రైజ్‌గా మారింది. ప్రస్తుతం సినిమా షూటింగ్ వేగంగా కొనసాగుతోంది.ఇలాంటి సమయంలో 'ఎల్లమ్మ' షూటింగ్‌కు సంబంధించిన ఓ తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. వేణు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫొటోలు అనుకోకుండా వివాదానికి దారి తీశాయి. ఆ ఫొటోల్లో తెలంగాణలోని ఒక పురాతన ఆలయ ప్రాంగణంలో షూటింగ్ జరుగుతున్నట్లు కనిపించగా, అక్కడ వేణు షూస్ వేసుకుని ఉండటం నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది.పవిత్రమైన దేవాలయ ప్రాంగణంలో షూస్ ధరించడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అంటూ కొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలంటూ సోషల్ మీడియాలో డిమాండ్లు మొదలయ్యాయి. దీంతో ఈ అంశంపై నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు.ఒక వర్గం మాత్రం వేణును సమర్థిస్తోంది. సినిమా షూటింగ్ సమయంలో భారీ లైటింగ్ సెటప్‌లు, ఎలక్ట్రికల్ వైర్లు, ఇతర సాంకేతిక పరికరాలు ఉండటంతో భద్రత కోసమే షూస్ వేసుకోవాల్సి వస్తుందని వారు వాదిస్తున్నారు. ఇది అవమానించే ఉద్దేశంతో చేసిన పని కాదని, పూర్తిగా సేఫ్టీ కారణాల వల్లే జరిగిందని చెబుతున్నారు.ఏదేమైనా, 'బలగం'తో అందరినీ ఒక్కటిగా చేసిన వేణు యెల్దండి, ఇప్పుడు 'ఎల్లమ్మ' షూటింగ్ ఫొటోల కారణంగా వివాదంలో చిక్కుకోవడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.




# ధురంధర్‌ను మించిన బోర్డర్-2

దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' తొలిరోజు కలెక్షన్ల విషయంలో 'ధురంధర్' ను బీట్ చేసింది. శుక్రవారం విడుదలైన 'బోర్డర్ 2' అదే రోజు.. భారతీయ బాక్సాఫీసు వద్ద రూ.32 కోట్లు (నెట్) కలెక్షన్లు రాబట్టింది. 'ధురంధర్' తొలిరోజు కలెక్షన్లు రూ.28.60 కోట్లు మాత్రమే. సన్నీ దేవోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో అనురాగ్ సింగ్ 'బోర్డర్ 2'ను తెరకెక్కించారు. 1971 ఇండో - పాక్ యుద్ధం నేపథ్యంలో జేపీ దత్తా తెరకెక్కించిన 'బోర్డర్'కు కొనసాగింపుగా వచ్చింది. ఈ సీక్వెల్ 28 ఏళ్ల తర్వాత వచ్చినా ప్రేక్షకాదరణ పొందడం విశేషం. ఈ సినిమా 1971 యుద్ధం తర్వాత జరిగిన మరో కీలకమైన సరిహద్దు పోరాటం చుట్టూ తిరుగుతుంది. మొదటి భాగంలో కేవలం ఆర్మీ పోరాటాన్ని మాత్రమే చూపిస్తే.. ఈసారి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా చేసిన త్రిముఖ పోరును కళ్లకు కట్టినట్లు ఉద్వేగభరితంగా చూపించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబరు 5న విడుదలైన ఈ సినిమా రూ.1300? కోట్లు రాబట్టింది.